ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 09.05.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆంధ్రప్రదేశ్లో వైఎస్సార్ కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల రాయలసీమ వెనుకబడిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే పార్టీలకు గుణపాఠం నేర్పాలని ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు.

2. ప్రపంచ వ్యాప్తంగా భారత ప్రతిష్టను ఇనుమడింపజేయడంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాత్రను కేంద్ర హోం మంత్రి అమిత్ షా కొనియాడారు.

3. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఛైర్మన్ పదవికి సామ్ పిట్రోడా చేసిన రాజీనామా ఆమోదం పొందింది.

4. ఐపిఎల్ క్రికెట్ పోటీల్లో భాగంగా హైదరాబాద్ లో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**PM-RAJAMPET**

ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ లోని రాజంపేట లోక్ సభ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ నిర్లక్ష్యం కారణంగా రాయలసీమ అనేక అవకాశాలున్నా వెనుకబడిందని ఆరోపించారు. పేదలకు అభివృద్ధి ఫలాలు అందించడంలో విఫలమవ్వడమే కాక మాఫియాను తయారుచేసిందని మోదీ ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమయిందని అన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వస్తే రాయలసీమతో పాటు ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధిని పతాకస్థాయికి తీసుకెళ్తామని అన్నారు. ఎన్డీఏ అధికారంలోకి రాగానే నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు రైతుల జీవితాల్లో మార్పు తీసుకొస్తామన్నారు.

కూరగాయలకు ప్రత్యేక స్టోరేజ్ క్లస్టర్స్ తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో రాజంపేట బిజెపి ఎంపి అభ్యర్థి ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్, జనసేన సీనియర్ నాయకుడు నాగబాబు, ఇతర ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు. ఆ తర్వాత మోదీ విజయవాడలో రోడ్ షో నిర్వహించారు. ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు నిర్వహించిన రోడ్ షో కు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. రోడ్ షో లో మోదీ వెంట టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాన్ పాల్గొన్నారు.

**NSD**

**PM WARANGAL**

దేశంలో వర్ణ వివక్షతో ప్రజలను అగౌరపరిస్తే సహించేది లేదని బిజెపి సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు. వరంగల్ లో నిన్న నిర్వహించిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ దేశానికి మొదటి ప్రాధాన్యం ఇస్తూ పని చేస్తుందని - కాంగ్రెస్, బిఆర్ఎస్ వంటి కుటుంబ పార్టీలు తమ కుటుంబాలకు ప్రాధాన్యమిస్తాయని విమర్శించారు. కుటుంబానికి ప్రాధాన్యతనిచ్చి కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధానమంత్రి పివి నరసింహరావును అగౌరవపరిచిందని ఆరోపించారు. ఎన్డీఏకు పివి నరసింహారావుపై గౌరవం ఉందని అందుకే ఆయనను భారతరత్నతో సత్కరించినట్లు చెప్పారు. అభివృద్ధికి ఓటు వేసి తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే పార్టీలకు గుణపాఠం నేర్పాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణంలో నిందితులుగా ఉన్న బిఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ పార్టీ కాపాడుతోందని, కాంగ్రెస్, ఇండి భాగస్వాములు ఎక్కడైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఆ రాష్ట్రాన్ని ఏటిఎంగా మార్చుకుంటున్నారని నరేంద్రమోదీ ఆరోపించారు. అంతకుముందు కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గం వేములవాడ బహిరంగ సభలో నరేంద్రమోది మాట్లాడుతూ... బిఆర్ఎస్, కాంగ్రెస్ లను విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఒకే

నాణానికి బొమ్మా, బొరుసని విమర్శించారు. అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు చేసే ఈ రెండు పార్టీలతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**NSD**

## AMIT SHAH-MAHAL RALLY

ప్రపంచ వ్యాప్తంగా భారత ప్రతిష్టను ఇనుమడింపజేయడంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాత్రను కేంద్ర హోం మంత్రి అమిత్ షా కొనియాడారు. మహరాష్ట్ర జల్నాలో షా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణం, గ్యాస్ కనెక్షన్లు, తాగునీటి సౌకర్యం, ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఆరోగ్య రక్షణ కల్పిస్తూ 80 కోట్ల మంది పేద ప్రజల జీవన స్థితిగతులను ప్రధాని మెరుగుపరిచారని షా చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం అంశాలను షా తన ప్రసంగంలో ప్రస్తావించారు.

**NSD**

## EVE UP CAMPAIGN

ఉత్తరప్రదేశ్‌లో బిజెపి అభ్యర్థులకు మద్దతుగా బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా లఖింపూర్ ఖేరీ , హర్దోయ్, కన్నౌజ్ జిల్లాల్లో ప్రచారం చేశారు. లఖింపూర్ పార్టీ అభ్యర్థి ఖేరీ అజయ్ మిశ్రా తేని తరుపున ప్రచారం చేస్తూ - ఈ ఎన్నికలు నరేంద్రమోదీని మూడోసారి ప్రధా నమంత్రి చేయడానికే కాకుండా , కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కొనసాగించడానికని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి , బిజెపి సీనియర్ నాయకుడు , యోగి ఆదిత్యనాథ్ - కాన్పూర్, ఇటా, షాజహాన్‌పూర్ జిల్లాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. BJP ప్రధాన కార్యదర్శి BL సంతోష్ - బారాబంకి, గోండా జిల్లాల్లో పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తన సోదరుడు , పార్టీ అభ్యర్థి రాహుల్ గాంధీ కోసం రాయ్‌బరేలీలో వీధి సమావేశాలు జరిపారు. రాయబరేలిలోని బఛ్రావాన్ ప్రాంతం నుంచి ఆమె ప్రచారాన్ని ప్రారంభించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ షాజహాన్‌పూర్‌లో జరిగిన ర్యాలీలో బీజేపీ ని విమర్శించారు. బహుజన్ సమాజ్ పార్టీ అధినేత మాయావతి హర్దోయ్ జిల్లాలో ఒక ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ... తమ పార్టీ ఈ ఎన్నికల్లో ఇతర ఏ పార్టీల మద్దతు లేకుండా గెలుస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు.

NSD

జెపి నడ్డా

ఉత్తర ప్రదేశ్ రాయ్ బరేలిలో అనుసరించాల్సిన ఎన్నికల వ్యూహంపై బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా లక్నోలో నేడు కీలక సమావేశం నిర్వహించనున్నారు. పలువురు బిజెపి నేతలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. చిత్రకూట్, ఫతేపూర్ జిల్లాల్లో జరిగే ఎన్నికల సభల్లో నడ్డా పాల్గొని ప్రసంగిస్తారు.

NSD

కిషన్ రెడ్డి:

రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ప్రజలు ఖండిస్తున్నారనీ , ఆ పార్టీ రిజర్వేషన్ ప్రచారం విఫలం అయిందని కేంద్రమంత్రి, తెలంగాణ BJP అధ్యక్షులు G కిషన్ రెడ్డి అన్నారు. రిజర్వేషన్ లబ్ధిదారులే బీజేపీపై విశ్వాసంతో మద్దతు పలుకుతున్నారని హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత రెడ్డిది బాధ్యతారాహిత్యమని కిషన్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి అహంకారపూరితంగా ప్రకటనలు చేస్తున్నారనీ , బూతులు మాట్లాడుతున్నారనీ ఆరోపించారు. రేవంత్ చెప్పేదొకటి.. చేసేదొకటిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెసు , BRS రెండూ ఒకటేనని ఆ పార్టీల నాయకులు కేంద్ర ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రిలో అభద్రతాభావం , అసహనం పెరిగిపోయాయని అన్నారు.

----MSL

## TELANGANA-OPPOSITION CAMPAIGN

బిజెపి, బిఆర్ఎస్ తెలంగాణకు చేసిందేమి లేదని ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. నిజామాబాద్ ఆర్మూర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన కాంగ్రెస్ హామీలపై ప్రశ్నించే హక్కు బిఆర్ఎస్ అధ్యక్షుడు కే. చంద్రశేఖరరావుకు లేదని రేవంత్ అన్నారు. నర్సాపూర్ లో రోడ్ షో నిర్వహించిన చంద్రశేఖరరావు బిజెపి, కాంగ్రెస్

ఒక్కటయ్యాయని ఆరోపించారు. రైతు రుణమాఫి విషయంలో కాంగ్రెస్ తన హామీని నిలబెట్టుకోలేకపోయిందని ఆయన ఆరోపించారు.

**NSD**

## EC- OBSERVERS 4TH PHASE

నాలుగో విడత లోక్‌సభ ఎన్నికల సంసిద్ధతను 354 మంది పరిశీలకులతో కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించింది. ఈనెల 13న నాల్గవ విడత పోలింగ్‌ను సజావుగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. పోలింగ్ స్టేషన్‌లలో ముఖ్యంగా వేడి పరిస్థితులను ఎదుర్కోవడానికి అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని పరిశీలకులను ఆయన కోరారు.

NSD

ECI- 5TH దశ అభ్యర్థులు

ఐదవ దశ లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి 6 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 49 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో మొత్తం 695 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈనెల 20న ఎన్నికలు జరగనున్న ఈ పార్లమెంటరీ నియోజకవర్గాల్లో మొత్తం ఒక వెయ్యి 586 నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా, దాఖలైన అన్ని నామినేషన్ల పరిశీలన అనంతరం 749 నామినేషన్లు సరైనవని తేలింది. ఐదో దశలో ఉత్తరప్రదేశ్‌లోని 14 లోక్‌సభ స్థానాలు , మహారాష్ట్రలోని 13 లోక్‌సభ స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లోని ఏడు స్థానాలు , బీహార్, ఒడిశాలో ఐదేసి లోక్‌సభ స్థానాలు , జార్ఖండ్‌లోని మూడు స్థానాలకు , జమ్మూ కాశ్మీర్ , లడఖ్ ల లో ఒక్కొక్క లోక్‌సభ సీటుకు ఈనెల 20వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

NSD

**BJP- INC-పిట్రోడా**

భారతీయులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు - కాంగ్రెస్ నేత సామ్ పిట్రోడాపై భారతీయ జనతా పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. పిట్రోడా భారతదేశ సంస్కృతి , గుర్తింపుతో

పాటు దేశ ప్రజలను అవమానించారని పార్టీ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడు తూ ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అసలు రూపం ఈ వ్యాఖ్యలతో బయటపడుతోందన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతం - ప్రజలను విభజించడమేనని త్రివేది ఆరోపించారు. పిట్రోడా వ్యాఖ్యలు - కాంగ్రెస్ ఆలోచనా ధోరణిని బహిర్గతం చేస్తోం దని బిజెపి నాయకుడు , కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఆరోపించారు. అంతకుముందు, పిట్రోడా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భారతీయులను చైనా, ఆఫ్రికా, అరబ్, శ్వేతజాతీయులతో పోల్చారు. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఛైర్మన్ పదవికి సామ్ పిట్రోడా చేసిన రాజీనామాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆమోదించారు.

NSD

**IPL CRICKET RESULT**

ఐపిఎల్ క్రికెట్ పోటీల్లో భాగంగా హైదరాబాద్ లో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు 9.4 ఓవర్లలో వికెట్లేమి నష్టపోకుండానే 167 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 75, ట్రావిస్ హెడ్ 89 పరుగులు చేశారు. నేడు హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాలలో పంజాబ్ కింగ్స్, రాయల్స్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి. **NSD**

**PM-RAJAMPET**

Prime Minister and Senior BJP leader Narendra Modi today participated in a public meeting in Rajampet Lok Sabha constituency in Andhra Pradesh. Addressing the gathering, he said that from mines and minerals to grand temples, from talented farmers to intelligent youth, from tourism potential to industries, Ralayaseema holds immense opportunities in many aspects. Despite this, there is no development in the region due to the negligence of the YSR Congress government, he added. Mr. Modi said that YSR Congress did not develop the poor and created the mafia. The countdown for the stepping down of the YSR Congress government has begun, he added. He said NDA would make Rayalaseema reach new

heights of success and make the state of Andhra Pradesh embrace unprecedented development.

Mr. Modi said that if the NDA government comes into power, they would complete all the irrigation projects and change the lives of the farmers. Special storage clusters for vegetables and food-processing units would be established, he added. He appealed to the public to vote for NDA candidates in the elections.

Former Chief Minister of undivided Andhra Pradesh and BJP candidate for Rajampet Lok Sabha constituency N. Kiran Kumar Reddy, Telugu Desam Party National Secretary Nara Lokesh, senior Janasena leader K. Nagababu, and several other NDA leaders were present.

Mr. Modi later held a road show in Vijayawada, which received rousing response from the public. The road show took place from Indira Gandhi Municipal Stadium to Benz Circle. Telugu Desam Party Chief Nara Chandrababu Naidu and Janasena Chief K. Pawan Kalyan accompanied Mr. Modi during the road show.

**<><><>ALLU MURALI/ANDHRA/MAIL/2052 HRS.**

**PM - WARANGAL:** Prime Minister and senior BJP Leader Narendra Modi said that country will not tolerate the disrespect of people on the basis of their skin colour. Addressing a election meeting in Warangal today, Narendra Modi said BJP's policy is Nation First and it works on that policy, whereas parties like the Congress and BRS have a family first policy. This family first policy is also the reason that Congress neglected and disrespected former Prime Minister late P V Narasimha Rao. While, NDA has respect for P V Narasimha Rao and honoured him with Bharat Ratna, he reminded. Prime Minister appealed to people to vote for development and give a fitting reply to those damaging Telangana interests. He alleged that the Congress Government is protecting the BRS functionaries, who were involved in Kaleswaram Lift Irrigation Project scam. He also alleged that wherever Congress and INDI partners are forming Government, they are making the State into an ATM. Speaking at a public meeting at Vemulawada in Karimnagar Lok Sabha Constituency this morning, Modi launched a scathing attack on BRS and Congress in the State. Modi said these political parties are like 'by the family, for the family, of the family' and corruption and appeasement link them. He alleged that both Congress and BRS are two faces of same coin and cautioned people on corruption and appeasement politics of these two parties. Earlier, Modi offered prayers at Sri Raja Rajeshwara Swamy Devasthanam in Vemulawada. ---NSD

**EVE BJP- INC-PITRODA**

BJP today slammed Congress leader Sam Pitroda over his alleged objectionable comments on Indians. Briefing media in New Delhi, party Spokesperson Sudhanshu Trivedi said, Mr. Pitroda has insulted India's culture and identity as well as the people of the country. He said as Lok Sabha election is moving ahead, the Congress is getting exposed. Mr Trivedi alleged, the whole ideology of Congress is about dividing people. Party leader and Union Minister Rajeev Chandrasekhar alleged that Mr Pitroda's comment reveals the mindset of Congress. Earlier, Mr Pitroda had compared Indians from different parts of the country to Chinese, Africans, Arabs and Whites. Meanwhile, Congress has distanced itself from the comment of Mr Pitroda, saying the analogies drawn by him to illustrate India's diversity are most unfortunate and unacceptable. In a social media post, party General Secretary; Jairam Ramesh said Congress completely dissociates itself from these analogies. **Meanwhile, Mr Pitroda has decided to step down as Chairman of the Indian Overseas Congress of his own accord. Mr Ramesh said, the party president has accepted his decision.**

**<><>ANUPAM/1925**

**TELANGANA-OPPOSITION CAMPAIGN**

Telangana Chief Minister and PCC President Revanth Reddy today said BJP and BRS have done nothing for Telangana. Addressing people at his Armoor Roadshow, held in support of his party candidate, he said BRS chief K Chandrasekhar Rao has no right to question about the implementation of the assurances given to people by the Congress. He will be holding another roadshow in Nizamabad later tonight.BRS chief and former Chief Minister K Chandrasekhar Rao levelled allegations against BJP and Congress that both have mingled, at his Narsapur roadshow this evening. He alleged that Congress did not implement its poll promises, especially waiver of the crop loan. He will be taking part in a roadshow at Patancheru roadshow later this evening.

**<><><>M. S. LAKSHMI,HYDERABAD,MAIL,2020 HRS.**

**AMIT SHAH-MAHAL RALLY**

Senior BJP leader and Union Home Minister Amit Shah addressed a public rally in Jalna, Maharashtra, this evening. He highlighted Prime Minister Narendra Modi's role in enhancing India's safety, prosperity, and global reputation. Beginning with homage to Marathwada Liberation

freedom fighters, Mr. Shah emphasized PM Modi's efforts in uplifting the living standards of 80 crore underprivileged citizens, providing essentials like housing, water, gas connections, and healthcare under Ayushman Bharat Yojana. Mr. Shah also criticized the I.N.D.I alliance, alleging it lacks a coherent policy, agenda, or leadership. He accused the Congress, a key member of the alliance, of involvement in a scam worth 12 lakh crore rupees. In his twenty-minute speech, he also mentioned Article 370, the Ram temple in Ayodhya, triple talaq, and Pakistan-sponsored terrorism.

BJP has nominated sitting MP and Union Minister of State for Railways, Raosaheb Danve, while the Congress has fielded Dr. Kalyan Kale. Jalna loksabha constituency is going to vote on 13th May.

**<><><>SAMARJIT THAKUR/SAMBHAJINAGAR/MAIL/2058 HRS.**

**HIMANI RANA::KR SSP-I 08.05.2024**
**EVE UP CAMPAIGN**

In Uttar Pradesh, Senior BJP leader and Union Home Minister Amit Shah campaigned today in Lakhimpur Kheri, Hardoi and Kannauj districts in favour of the Party candidates. He campaigned for Union Minister of state for Home affairs and party candidate from Lakhimpur Kheri Ajay Mishra Teni and appealed to the people that this election is not only for making Narendra Modi third time Prime Minister but also to continue the welfare schemes of Central Government. Senior BJP leader and Chief Minister of state Yogi Adityanath campaigned in Kanpur, Etah and Shahjahanpur districts.BJP's organisational secretary BL Santosh held meetings with party functionaries in Barabanki and Gonda districts.Congress General secretary Priyanka Gandhi today addressed many Nukkad Sabha or Street meetings in Raebareli for his brother and party candidate Rahul Gandhi. She started her campaign from Bachrawan area of Raibareli. Targeting BJP, she said that the saffron party is misleading people and if her party comes to power then wages of Asha workers, Anganwadi workers and MGNREGA workers will be doubled.Congress leader and incharge of Uttar Pradesh Avinash Pandey also held meeting with party functionaries in Jalaun district.

Samajwadi Party Chief Akhilesh Yadav today came down heavily on BJP in a rally in Shahjahanpur and said that saffron party does false promises and they want to change constitution. He addressed political rallies in favour of Party candidates in Farrukhabad and Hardoi also. Addressing a rally in Hardoi district Bahujan Samaj Party Supremo supremo Mayawati said that her party is confident that it will win and does not need

any support from other parties.

**<><><>SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/1748 HRS.**

**HIMANI RANA SSP-1 08/05/2024**

**EC- OBSERVERS 4TH PHASE**

Election Commission today reviewed the preparedness for the fourth phase of Lok Sabha polls with 354 observers. The meeting was held through video conferencing. During the meeting, the Chief Election Commissioner Rajiv Kumar directed them to ensure smooth, free and fair polling to be held on 13th of this month during the fourth phase. He also asked the observers to ensure all amenities at polling stations especially to combat heat conditions.

**<><> Anand/1732**

**SB SSP-1 08/05/2024**

**ECI- 5TH PHASE CANDIDATES**

A total of 695 candidates are in the fray for 49 Parliamentary Constituencies of six States and two Union Territories in the fifth phase of the Lok Sabha Elections. A total of one thousand 586 nominations were filed for these Parliamentary Constituencies which are going for polls on 20th May. The last date for filing nominations was the 3rd of this month and after the scrutiny of all nominations filed, 749 nominations were found valid. In the fifth phase, polling will be held on the 20th of May for 14 Lok Sabha seats in Uttar Pradesh, 13 Lok Sabha seats in Maharashtra, seven seats in West Bengal, five Lok Sabha seats each in Bihar and Odisha, three seats Jharkhand and one Lok Sabha seat each in Jammu and Kashmir and Ladakh.

**<><> Anand /1649 HRS**

**SHUKLA FSP-I 8.5.24**

**BJP- INC-PITRODA**

BJP today slammed Congress leader Sam Pitroda over his alleged objectionable comments on Indians. Briefing media in New Delhi, party Spokesperson Sudhanshu Trivedi said, Mr. Pitroda has insulted India's culture and identity as well as the people of the country. He said as Lok Sabha election is moving ahead, the Congress is getting exposed. Mr Trivedi alleged, the whole ideology of Congress is about dividing people. Party leader and Union Minister Rajeev Chandrasekhar alleged that Mr Pitroda's comment reveals the mindset of Congress. Earlier, Mr Pitroda had

compared Indians from different parts of the country to Chinese, Africans, Arabs and Whites. Meanwhile, Congress has distenced itself from the comment of Mr Pitroda, saying the analogies drawn by him to illustrate India's diversity are most unfortunate and unacceptable. In a social media post, party General Secretary, Jairam Ramesh said Congress completely dissociates itself from these analogies.

Anupam Mishra/1330

**IPL CRICKET RESULT**

In IPL Cricket, Sunrisers Hyderabad defeated Lucknow Super Giants by ten wickets at the Rajiv Gandhi International Stadium in Hyderabad tonight. Batting first after winning the toss, Lucknow Super Giants scored 165 runs for 4 wickets in the stipulated 20 overs. Ayush Badoni was the top scorer for Lucknow Super Giants who remained unbeaten with a blistering 55 runs off 30 balls while Nicholas Pooran made 48 runs. For Sunrisers Hyderabad Bhuvneshwar Kumar scalped 2 wickets. In response, Sunrisers Hyderabad made 167 runs without losing any wicket in just 9.4 overs. The opener duo of Abhishek Sharma and Travis Head scored 75 and 89 runs respectively to chase down the target. Travis Head was adjudged the Player of the Match. Tomorrow, Punjab Kings will take on Royal Challengers Bengaluru at Himachal Pradesh Cricket Association Stadium in Dharamshala.

<><><> **NET/2256 HRS**